డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన టిడిపి నాయకులు, అధికారులు

యాడికి, జులై 5 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా, రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని తెలియజేయగా ఎమ్మెల్యే ఈఓఆర్డిని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వెంటనే స్పందించిన ఈఓఆర్డి శశికళ, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు కాలనీలోకి వెళ్లి సమస్యను పరిష్కరించారు.

వ్యాపారి పైన కేసు నమోదు

యాడికి, జులై 5 (అనంత ప్రభ)

మొక్కజొన్న పంట కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన వ్యాపారి పైన కేసు నమోదు చేసినట్లు యాడికి సీఐ ఈరన్న తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు హైదరాబాదుకు చెందిన ఏ సంతోష్ కుమార్ అనే వ్యక్తికి శ్రీ చంద్రాల పరమేశ్వర ట్రేడర్స్ ఆల్ ఫౌల్ట్రీ ఇంగ్రిడియన్స్ మరియు రా మేటిరియల్స్ సంస్థ ఉన్నది అని చెప్పి దానికి సంబందించిన విజిటింగ్ కార్డ్ ను వాట్స్అప్ లో యాడికి మండలము తూట్రాల్లపల్లి గ్రామానికి చెందిన నూతల సాయి కళ్యాణ్, తండ్రి పెద్దయ్యకు పంపి మాయమాటలు చెప్పి 14 లారీల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి అందుకు అయిన మొత్తం 1,28,14,340 రూపాయలకు గాను నాకు 68,26,080 రూపాయలు ఇచ్చి మిగతా 59,88,260 రూపాయలు ఇవ్వకుండా మోసం చేశారని, నూతల సాయి కళ్యాణ్, తండ్రి పెద్దయ్య ఇచ్చిన పిర్యాదు పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు

ఆత్మకూరు లో మొహరం పండుగ పానకాల మహోత్సవం

ఆత్మకూరు, జూలై 5 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలో మొహరం పండుగ ను పురాతన కాలం నుండి ఆనవాయితీగా నేటి వరకు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ ను ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తుల కోరికలు తీర్చే బంగారంగా వెలసిన సద్దానప్ప స్వామి వారికి పూల హారాలు మరియు వెండి ఆభరణాలతో పీర్ల స్వాములను అలంకరించారు. ఆదివారం రోజున పానకాల,(ఊరేగింపు) మహోత్సనానికి పీర్ల స్వామిలు ఘనంగా ముస్తాబయ్యాయి. 6-7-2025 తేదీన భక్తులు పానకాలను భక్తిశ్రద్ధలతో సాయంత్రం పీర్ల చావడికి తీసుకువచ్చి మొక్కుబడి ఉన్న భక్తులు చక్కెర చదివింపులతో మరియు పానకాలను పీర్ల స్వాములకు సమర్పించి అగ్నిగుండాన్ని వెలిగిస్తారు. అనంతరం అదే రాత్రి పీర్లదేవుల్లను (పెద్దసరగత్తే కి) ముస్తాబు చేసి తప్పెట్లు మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల గుండా పీర్ల స్వాముల ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా ఘనంగా నిర్వహిస్తారు.ప్రతి ఏటా మొహరం పండుగను హిందూ ముస్లింలు కలకగా అన్నా తమ్ముళ్ల సోదర భావంతో భక్తిశ్రద్ధల నడుమ పీర్ల పండుగ ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు

కూడేరులో వైభవంగా చిన్న సరిగెత్తు ఊరేగింపు

కూడేరు, జులై 5 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శనివారం రోజున మొహరం పండుగను పురస్కరించుకొని పీర్ల చావడి నందు చిన్న సరిగెత్తు కు ముల్లా సాబ్ మైనుద్దీన్ పీర్ల స్వాములను వివిధ రకాల పూలు,వెండి ఆభరణాలతో పీర్లదేవుళ్లను అలంకరించి ముస్తాబ్ చేశారు. పవిత్రమైన ఈ మొహరం వేడుకను హిందూ ముస్లింలా కలయికగా ఒకరికి ఒకరు అన్నా , తమ్ముళ్ల అనే సోదర భావంతో భక్తిశ్రద్ధల నడుమ కలిసి మెలిసి పీర్లదేవుళ్ళు ను తప్పెట్లు, మంగళ వాయిద్యాలతో పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.

ఉరవకొండ, జూలై 5 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి ,సిరికల్చర్ డిపార్ట్మెంట్.హెడ్, ప్రసాద్ రెడ్డి అధ్యాపక బృందానికి (కానుగా, ఉసిరి, సీతాఫలం)లి 180 మొక్కలను అలాగే ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి ,అధ్యాపకురాలు పద్మజ (కానుగా, ఉసిరి, సీతాఫలం) 150 మొక్కలను నాగమల్లి ఓబులేష్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నాగమల్లి ఓబులేష్ మాట్లాడుతూప్రతి ఒక్కరూ మొక్క నాటి సంరక్షించాలని అన్నారు

మొక్కలు నాటడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవి పర్యావరణాన్ని మెరుగుపరుస్తాయి, గాలిని శుభ్రపరుస్తాయి, నీటిని సంరక్షిస్తాయి, నేలను ఆరోగ్యంగా ఉంచుతాయి మరియు వన్యప్రాణులకు ఆవాసాన్ని కల్పిస్తాయి. అలాగే, ఇళ్ళు మరియు పరిసరాలను చల్లబరుస్తాయి, విద్యుత్ బిల్లులను తగ్గిస్తాయి మరియు ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉంటాయి.అని చెబుతూటెక్నాలజీ వైపు ముందుకు వెళుతూ ప్రాణవాయువునువిస్మరిస్తున్నామని జై కిసాన్ నాగమల్లి ఓబులేసు ఆవేదన వ్యక్తం చేశారు

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

యాడికి, జులై 5 (అనంత ప్రభ)

కూటమి ప్రభుత్వము ఏడాది పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. శనివారం యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని సమాచారం తెలుసుకున్నారు, ప్రభుత్వ పథకాలు అందని వారి వివరాలను నమోదు చేసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ మంచినీటి సమస్యలు స్థానికులు తెలుపగా వాటిని పరిష్కరించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు,

మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాదాల అనిల్, పరమి చరణ్, నాగముణి రెడ్డి, రవికుమార్ రెడ్డి, అనిత, బిజెపి యాడికి మండల అధ్యక్షుడు వద్ది రాజశేఖర్, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహ చౌదరి, తాండ్ర విక్రం, వెలిగండ్ల ఆదినారాయణ, బొట్టు శేఖర్, మధురాజు, మండల, పంచాయతీ, సచివాలయ అధికారులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

శింగనమల, జూలై 5 (అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వవిధానాలను తీసుకోస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలనుమరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే.

గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకివస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేసాతమని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కాని రాష్ట్రంలో కూటమిప్రభుత్వము ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల

భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడం లేదు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని భారతకమ్యూనిస్టుపార్టీసిపిఐ డిమాండ్ చేస్తున్నది.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, చికెన్ భాషా,రైతు సంఘం మండల అధ్యక్షులు బయన్న, సిపిఐ నాయకులు నారప్ప, రామసుబ్బారెడ్డి,బండివెంకటరాముడు,శీనా, రామాంజనేయులు, జయరాం నాయక్, నారాయణస్వామి, ప్రభాకర,ముత్యాలు, సూర్యనారాయణ,నల్లప్ప, రామకృష్ణ, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, జూలై 5 (అనంత ప్రభ)

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసి%డ%పీఎన్డిటి యాక్ట్ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం) కి సంబంధించిన డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఆడపిల్ల కూడా పుట్టకముందే చనిపోకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన పది సూత్రాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, గంజాయి, డ్రగ్స్ నివారణ ఎంతో ముఖ్యమైనవని, లింగ నిర్ధారణ నేరమన్నారు. పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ, న్యాయశాఖ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, లింగ నిర్ధారణ గురించి సమాచారం అందించాలన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం, బాలికల అభివృద్ధికి తోడ్పడుదాం అనే పోస్టర్లను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, కలెక్టరేట్ డిస్

ప్లే బోర్డులో వచ్చేలా చూడాలన్నారు. కర్ణాటకలోని బళ్లారిలో లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్ల వివరాలు ఇవ్వాలని, డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి ఇంటిలిజెంట్ వింగ్ నివేదిక అందించాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా.దుర్గేష్, సిఐ భాష, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ఆశారాణి,వేణు ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

యాడికి, జులై 5 (అనంత ప్రభ)

సీపీఐ రాష్ట్రసమితి పిలుపుమేరకు యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ కూడలి నుండి ర్యాలీగా బయలుదేరి శనివారం విద్యుత్ కార్యాలయం ఎదుట బైఠాయించి సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ 15, 485 కోట్ల భారం ప్రజలపై మోపిందని, అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వ విధానాలను తీసుకొస్తున్నదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను మరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారు. గృహ వినియోగాలకు సంబంధించి విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు, గత జగన్మోహన్ రెడ్డి

ప్రభుత్వం ఆదానీతో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్లపాటు దాదాపు ఒక లక్షా పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్షగాని, కనీసం నోరు మెదపడంగానీ చేయడము లేదు, ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్ సిపిఐ సీనియర్ నాయకులు నబి రసూల్, రమణయ్య సిపిఎం మండల కార్యదర్శి బషీర్, సిపిఎం పట్టణ కార్యదర్శి మోహన్, సిపిఐ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

గుంతకల్ వై.ఎస్.ఆర్ పార్టీ ఎస్.సి.సెల్ జాయింట్ సెక్రటరీగా మాజీ మునిసిపల్ చైర్మెన్.జంకల రాంజినేయులు

గుంతకల్లు, జూలై 5 (అనంత ప్రభ)

గుంతకల్లు మాజీమునిసిపల్ ఛైర్మెన్ జింకల.రాంజినేయులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,వై.ఎస్.ఆర్.పార్టీ అధినేత జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఒక దళిత జాతి,ఒక అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తునా జింకల రాంజినేయులు ఎస్.సి జాయింట్ సెక్రటరీ నియమించినందు గుంతకల్ మాజీ యమ్.యల్.ఏ.వెంట్రామిరెడ్డి మరియు పార్టీ నాయకులకు నా అభినందనలు తెలుపుతూపార్టీ ఆదేశాల మేరకు నామీదా నమ్మకం పెట్టి పార్టీ కోసం నాసాయ శక్తులు కృషి చేస్తానని వారి నమ్మకం నాపైన ఉంచిన గుంతకల్ ప్రతి వై.ఎస్.ఆర్.సి.పి.పార్టీ కార్యకర్తలకు



నాతోటి.పార్టీ నాయకులు నన్ను ముందు ఉండి పార్టీ కోసం పనిచేయుచున్న కార్యకర్తలకు మిత్రులకుధన్యవాదములు తెలపడం జరిగింది.

చోళసముద్రం నీటి ట్యాంకు ను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్

కూడేరు, జూలై 5 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామం నందు శనివారం రోజున గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో స్థానిక గ్రీన్ అంబాసిడర్ ద్వారా తాగునీటి ట్యాంక ను బ్లీచింగ్ పౌడర్ ట్యాంక్ ను శుభ్రం చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జూలై 5 (అనంత ప్రభ)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించిన మా ప్రియతమ నాయకుడు, పార్టీ అధ్యక్షుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జగనన్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అనుబంధ విభాగాల బలోపేతానికి, సంస్థాగత నిర్మాణం మరింత సమర్థవంతంగా జరిగేలా పార్టీ నేతల సహకారంతో నా సంపూర్ణ శక్తిని అంకితం చేస్తాను.

జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాలన్న లక్ష్యంతో, పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తతో ఐక్యంగా ముందుకు సాగుతూ, నిబద్ధతతో పని చేస్తాను.

ఈ బాధ్యతలోకి నా ప్రయాణంలో నన్ను నిరంతరం ప్రోత్సహిస్తున్న పార్టీ నాయకత్వానికి, మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవ

ఉరవకొండ, జూలై 5 (అనంత ప్రభ)

జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నల్లాని రాజేశ్వరికి అరుదైన గౌరవం దక్షిణభారత మహిళావిజేత" అవార్డుకు ఎంపిక

ఉరవకొండ, జూలై 5 (అనంత ప్రభ)

ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరికి అరుదైన గౌరవం దక్కింది. మూడు దశాబ్దాలకు పైగా బహుముఖ సేవలందిస్తున్న ఆమె, దక్షిణ భారత మహిళా విజేత - 2025 పురస్కారానికి ఎంపికయ్యారు. గత ఏడాది ఇదే అవార్డును ఆర్డీటి డైరెక్టర్ విశా ఫెర్రర్ అందుకున్నారు. విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవారంగాల్లో నల్లాని రాజేశ్వరి అందిస్తున్న బహుముఖ సేవలు స్ఫూర్తిదాయకమని అవార్డు ఎంపిక కమిటీ ప్రశంసించింది. అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ తమిళనాడు రాష్ట్ర శాఖ, ట్వల్ మేగజైన్, గ్లోబల్ పింక్ ఆర్మీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ, "బేటీ బచావో - బేటీ పడావో" విభాగం తమ వంతు సహకారం అందిస్తున్నాయి. జూలై ఆరో తేదీ చెన్నైలో జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఆమెకు అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

ఎఫీషాప్ డీలర్ పై కేసు నమోదు

ఉరవకొండ, జూలై 5 (అనంత ప్రభ)

బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం ఏపీ షాప్ డీలర్ తూకంలో కార్డుదారునికి తక్కువగా ఇవ్వడంతో డీలర్ పై కేసు నమోదు చేసినట్లు గుంతకల్ డివిజన్ తూనికల కొలతల అధికారి వై జి, శంకర తెలిపారు. కార్డుదారునికి 20 కేజీలు బియ్యం ఇవ్వాల్సిండగా ఒక కేజీ 300గ్రాములు తక్కువ ఇచ్చినట్లు ఆయన తెలిపారు లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డివిజన్లో చౌక ధాన్యపు డీలర్లు తూకంలో కార్డు దారులకు మోసం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.